
చిన్న రాజు మరియు ఎండలేని చేప







ఏడు మంది రాజులు ఉంటారు.

ఏడు చేపలు తెస్తారు. ఎండ వేస్తారు.

అన్ని చేపలు ఎండుతాయి. ఒకటి మాత్రం ఎండదు.

చిన్న రాజు చేప దగ్గరికి పోయి అడుగుతాడు.

"చేప! చేప! ఎందుకు ఎండలేవు?"

అప్పుడు ఎండలేని చేప చెప్తది –


"నాకు గడ్డి ఎదురు వచ్చింది. అందుకే ఎండలేను."

చిన్న రాజు గడ్డి దగ్గరికి పోయి అడుగుతాడు-

"గడ్డి! గడ్డి! ఎందుకు ఎదురు వచ్చినావు?"

అప్పుడు ఎదురు వచ్చిన గడ్డి చెప్తది —

"నాకు ఎద్దు తినలేదు. అందుకే ఎదురు వచ్చిన."



చిన్న రాజు ఎద్దు దగ్గరికి పోయి అడుగుతాడు-

"ఎద్దు! ఎద్దు! ఎందుకు గడ్డికి తినలేవు?"

అప్పుడు ఎద్దు చెప్తది —

"నాకు గాయిదోడు ఇడవలేదు. అందుకే నేను గడ్డికి తినలేను."

చిన రాజు గాయిదోడు దగ్గరికి పోయి అడుగుతాడు-

"గాయిదోడ! గాయిదోడ! ఎందుకు ఇడవలేవు?"

అప్పుడు గాయిదోడు చెప్తాడు


"నాకు అవ్వ బువ్వ ఇయ్య లేదు. అందుకే నేను ఇడవలేదు"

చిన్న రాజు అవ్వ దగ్గరికి పోయి అడుగుతాడు-

"అవ్వా! అవ్వా! ఎందుకు బువ్వ ఇయ్య లేవు?"

అప్పుడు అవ్వ చెప్తది - "నా కొడుకు ఏడ్వండు

అందుకే బువ్వ పెట్టలేను."



చిన్న రాజు కొడుకు దగ్గరికి పోయి అడుగుతాడు-

"కొడుక! కొడుక! ఎందుకు ఏడ్చినావు?"

అప్పుడు ఆ కొడుకు చెప్పాడు - "నాకు చీమ కర్చింది. అందుకే ఏడ్చిన."



చిన్న రాజు చీమ దగ్గరికి పోయి అడుగుతాడు -

"చీమ! చీమ! ఎందుకు కొర్చినావు?"

అప్పుడు ఆ చీమ చెప్తది - "నా బంగారు పుట్టలో వేళ్ళు పెడ్తె నేను కొర్కనా?"

బాగరెడ్డిపల్లి పిల్లల క్యాంపు - మే 1995